నవతెలంగాణ

మహబూబ్‌నగర్

మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ-జడ్చర్ల



జడ్చర్ల కొత్త బస్టాండ్లో కావేరం పేటకు చెందిన సలాం వారి కుటుంబం ఆటోలో బ్యాగ్ మర్చిపోయి వెళ్లారు. బ్యాగ్ లో తులం బంగారం వెండి బ్రాస్లెట్ మర్చిపోయారు.అది గమనించిన సలాం కుటుంబం సీఐకి చెప్పగా సిఐ ఆదిరెడ్డి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ హాజీ కి ఫోన్ చేసి విషయం చెప్పగా ఆలోపే ఆటో డ్రైవర్ ఖజా తన ఆటోలో బ్యాగు మరిచి పోయారని తీసుకువచ్చి ఆదిరెడ్డి సమక్షంలో సలాం కుటుంబ సభ్యులకు బ్యాగును అప్పగించారు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ఖాజాను సిఐ ఆదిరెడ్డి హాజీలు అభినందించారు.

ఎన్యూమరేటర్ల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు నర్సింలు



నవతెలంగాణ-మిడ్జిల్

ఎన్యూమరేటర్ల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య మండల అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు, సర్వే ఉదయం పూట నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యా ర్థులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఒక ఎనిమినేటర్ కు 100 ఇండ్లు మాత్రమే కేటాయించాలన్నారు. అంతకుమించితే ఇంకా ఒకరిని అదనంగా ప్రభుత్వ నిర్వహించాలని కోరారు.సర్వే చేయడానికి సమ యం ఎక్కువగా సమయం పడుతుంది గనక సర్వే రోజులను పెంచాలి అని డిమాండ్ చేశారు.ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్స్ అందరికీ నగదు పారి తోషికం పెంచాలన్నారు. ప్రతి ఎనిమినేటర్స్ కు సహాయకులను నియ మించాలి ప్రభుత్వాన్ని కోరారు. డాటా ఎంట్రీ ఎన్యూమరేటర్స్ కు ఏమాత్రం సంబ ంధం లేకుండా పూర్తిగా మండల స్థాయిలోని అధికారులు చూసుకోవాలని తెలిపారు.

మంచి లక్ష్యాలను ఎంచుకోండి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మంచి లక్ష్యాలను ఎంచుకోండి అప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్వాతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రివర్యులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాల లో విద్యార్థులను లకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.వీరిలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తు బాగుండాలంటే చదువు తో పాటు ఏదైనా ఒకస్కిల్స్‌లో నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయడానికి ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే పాలమూరు యూనివర్సిటీ లో నూతనంగా ఇంజనీరింగ్,లా కళాశాల అనుమతి తీసుకొని రావడం జరిగిందన్నారు. మన మహబూబ్ నగర్ విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశమని,ఇంజనీరింగ్ చదవాలనే వారు పాల మూరు యూనివర్సిటీ లో నూతనంగా ప్రారంభించనున్న ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో అధిక సంఖ్యలో సీట్లు పొందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టి పీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కృష్ణయ్య యాదవ్, ఎస్సి సెల్ చైర్మన్ సాయి బాబా, అజ్మత్ అలి , నిర్వాహకులు ఫయాజ్, ఫక్రుద్దీన్ ఖురేషీ, మహ్మద్ ఫైసల్, జహీర్ అహ్మద్, మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా ప్రజావాణి



నవతెలంగాణ -బాలానగర్

ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వాడిగా ప్రజావాణి కార్యక్రమం నడుస్తుంది ఒక్క ప్రజావాణి కార్యక్రమంలో కూడా ఫిర్యాదులు రాకపోవడంతో అధికారులు కార్యదర్శులు వచ్చి పోతున్నారు.సోమవారం గ్రామ కార్యదర్శులు గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించడంలో బిజీగా ఉండటంతో కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి ఒక ఫిర్యాదు కూడా రాకపోవడంతో మండల అభివృద్ధి అధికారి కుమార్ రెడ్డి. ఏపీవోవ్యవసాయ శాఖ అధికారి ముగ్గురే ఉన్నారు.

పేదింటి వృద్ధులకు పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ - నవాబ్‌పేట

మండల కేంద్రంలోని జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ నెల వృద్ధులకు, దివ్యాంగులకు చిన్న మొత్తం 100 రూపాయలు చొప్పున110 మంది లబ్ధి దారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ట్రస్ట్ డైరెక్టర్లు నర్సింహచారి, సుధాకర్ చారిలకు వృద్ధులు వికలాంగులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.పేదల పక్షాన దేవుని రూపంలో తనకు తోచిన సహాయం చేయడం వారి అదృష్టంగా భావిస్తున్నామని అంటున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుధాకర్ చారి,మండల మాజీ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పుట్టి అంజనేయులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంకర నిరంజన్, పుట్టి తిరుపతయ్య, ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం,దేవరకొండ రఘు,జోగు చందు తదితరులు పాల్గొన్నారు.



ఆజాద్ సేవలు మరువలేనివి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



భారత రత్న, స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయ ంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 11న "మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు.దేశంలో విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరా చారి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుపై బండ

- అడ్డుగా వచ్చిన 15 లక్షల క్యూబిక్ మీటర్ల పరుపురాయి
- తొలగించకపోతే రిజర్వాయర్లకు నీరు కష్టమే
- బండ తీయడానికి రూ. 60 కోట్లు ఖర్చు అయ్యే అవకాశం
- 80 శాతం పూర్తైనా ప్రాజెక్టు పనులు
- బండను తొలగించి పనులు పూర్తి చేసి రబీకి నీటిని అందివ్వాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 2015 జూన్ 15న భూత్పూర్ మండలం కర్వేనా దగ్గర ప్రాజెక్టు పనులకు అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్‌జిల్లాలో 7 లక్షల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 2.7 లక్షల ఎకరాలు, రంగారెడ్డి జిల్లాలో 0.30 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరు నుంచి నీటిని తోడి నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వేనా, ఉద్దండాపూర్, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్లకు సాగు తాగు నీటిని అందించడానికి 90 టీఎంసీల నీటిని తోడడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు. మరోవైపు



కాల్వల్లో వచ్చిన బండ సాంకేతిక సమస్యల వల్ల సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది.రూ. 35 వేల కోట్ల అంచనాలతో రూపొందించినా ఈ పథకం తాజాగా ఖర్చు రూ. 55 వేల కోట్లకు పెరిగింది.ఏదుల, వట్టెం వరకూ పనులు పూర్తయినా.. ఉద్దండపూర్, కర్వేనా ప్రాజెక్టు పనులు 70 శాతానికి మించి పనులు కాలేదని పలువురు తెలిపారు. ముఖ్యంగా 3వ ప్యాకేజీ పనులలో భాగంగా కొల్లాపూర్ మండలం కల్వకోల్ దగ్గర

టీసే కెనాల్ పనుల్లో 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండ వచ్చింది. కాల్వపై కింది బాగానా పనులు పూర్తయినా... కల్వకోల్ దగ్గర పనులు జరగకపోవడంతో ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగునీటిపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ బండ తీయడానికి రూ. 60 కోట్లు ఖర్చు అవుతోంది. ఇప్పటి నుంచి బండ తీయడం మొదలు పెట్టినా.. పనులు పూర్తి కావడానికి మూడు నెలల సమయం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జనవరిలోనే నీటిని విడుదల చేస్తామని చెప్పిన హామీకి ఈ బండ అడ్డుగా మారింది. 5వ ప్యాకేజీ 70 శాతం ,6వ ప్యాకేజీ 96 శాతం ,7వ ప్యాకేజీ 72 శాతం పనులు పూర్తి అయ్యాయి. ఈమూడు

ప్యాకేజీలకు కలిపి 7వేల కోట్లకు గాను 5200 కోట్లు ఖర్చు చేశారు.కాంట్రాక్టర్లకు ఇంకా 2వందల కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు రావాల్సింది.

బండను తొలగించకపోతే ....

కల్వకోల్ దగ్గర ఉన్న బండను తొలగించకపోతే రూ. 55 వేల కోట్లు ఖర్చు పెట్టి పనులు చేసినా ప్రయోజనం లేదు. ఐదు రిజర్వాయర్ల పనులు సుమారు 70 శాతం పూర్తయినాయి. బండను తీయడానికి రూ. 60కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ప్రభుత్వం ప్రాజెక్టును జనవరి నాటికి పూర్తి చేసి నీటిని వదులుతామని చెబుతోంది.

నిధులు ఇవ్వకపోవడంతో ఆగుతూ..సాగుతూ...

చేసిన పనులకు నిధులు ఇవ్వకపోవడం వల్లనే పనులు జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పథకం మొదలు పెట్టిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రాజెక్టుకు విడుదల చేసిన బడ్జెట్ ఇలా ఉంది. 2019-20 లో రూ. 3035 కోట్లు, 2020 - 21లో 368.58 కోట్లు విడుదల చేశారు.

2021-21లో 960 కోట్లు, 2022-23లో 1400 కోట్లు, 2023-24లో 1187 కోట్లు, 2024-25లో 1285 కోట్లు కెటాయించారు. కెటి యించిన దాంట్లో 70 శాతానికి మించి ఖర్చు చేయ లేదు.దీంతో పాలమూరు రంగారెడ్డి పనులు ఆగుతూ.. సాగుతూ...నత్తను తలపిస్తున్నాయి.

పనులు పూర్తి చేసి రబీకి నీళ్లు ఇవ్వాలి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 9 ఏళ్ల నుంచి నత్తను తలపిస్తున్నాయి. బడ్జెట్ కొరత సాంకేతి సమస్యలు ప్రాజెక్టు పనులకు ఆటంకంగా మారాయి. నిధులు విడదల చేసి పనులుయ పూర్తి చేయాలి. లేనిచో ఉద్యమం తప్పదు.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

నార్లాపూర్ రిజర్వాయరు మొదలుకొని ఏదుల మీదుగా వట్టెం కర్వేనా, ఉద్దండపూర్ మీదుగా లక్ష్మీదేవిపల్లికి సాగు తాగునీరు అందాలంటే... కొల్లాపూర్ మండలం కల్వకోల్ దగ్గర 3 ప్యాకేజీలో వచ్చిన బండను తొలగించాలి. గతంలో మక్తల్ నియోజకవర్గం సంగంబండ రిజర్వాయరులో వచ్చిన బండ మాదిరిగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో వచ్చింది. ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి అయ్యాయి. ముఖ్యంగా రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకొని టన్నెల్‌లో వచ్చిన సాంకేతిక సమస్యలను అధిగమించి నీటిని సాగు భూములకు అందిద్దామంటే... కల్వకోల్ దగ్గర వచ్చిన బండ సమస్యగా మారింది.బండను తొలగించడానికి రూ.60 కోట్లు ఖర్చు అయ్యే అవకాశాలున్నాయని అంచనా.. ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం స్పందించి నిధులు అదనంగా కెటాయించి పనులు పూర్తి చేయాలని రైతు సంఘాలు కోరారు.



5,6,7 ప్యాకేజీ పనులు 85 శాతం అయ్యాయి.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనుల్లో భాగంగా 5,6,7 ప్యాకేజీలు 85 శాతం పూర్తి అయ్యాయి.కొన్ని బిల్లులు రావాల్సింది. పనులకు ఎక్కడా ఇబ్బంది లేదు. జనవరి నాటికి పనులు పూర్తయి నీటిని వదలడానికి కృషి చేస్తున్నాం. ముఖ్యంగా నర్సాయిపల్లి గ్రామ కంఠం నిర్వాసితులు వారి సమస్యలు ఏమున్నాయో మాకు చెబితే వాటిని పరిష్కారం కోసం కృషి చేస్తాం.

రవీందర్, ఇఇ పీఆర్ఎల్ఐ నాగర్‌కర్నూల్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య
- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ జడ్చర్ల

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ



మధ్యాహ్న భోజన కార్మికులకు జడ్చర్ల మండల పరిధిలో 2023 జనవరి నుండి ఏప్రిల్ వరకు రాష్ట్ర ప్రభుత్వం వేయవలసిన జీతాలు గుడ్ల బిల్లులు వేయలేదన్నారు. 2023 జూన్ నుండి డిసెంబర్ వరకు రాలేవన్నారు. 2024 ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు రాలేదన్నారు. 2024 జూన్ నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం వేయవలసిన వేతనాలు మరియు పెండింగ్ బిల్లు రావాలని తాహసిల్దార్ కి విన్నవించారు. మార్కెట్ లో ఒక గుడ్డు ధర 6.50 రూపాయలు ఉంటే మాకు మాత్రం ఐదు రూపాయలు మాత్రమే ఇస్తామం టున్నారు. అవి కూడా రావడం లేదు మేము అప్పులు తెచ్చి పెడుతున్నాము ఉదయం రాగిజావా కాచి పోయాలన్నారు. ఆ పని కి కూడా మాకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. గుడ్లు కచ్చితంగా పెట్టాలని హెడ్మాస్టర్లు ఒత్తిడి తెస్తున్నారన్నారు. గుడ్లు పెడితేనే మీరు ఈ పని చేయండి లేకపోతే మీరు వెళ్లిపోండి అని వేధిస్తున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు కచ్చి తంగా మేము అధికారంలోకి వస్తే కచ్చి తంగా10 వేలు పెంచుతామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం వచ్చిన తర్వాత అవి బుట్ట దాఖలు అయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌసల్య, పద్మ, అంజమ్మ యాదమ్మ, ఎల్లమ్మ, శాంతమ్మ, కమలమ్మ ,షబానా హస్మా ,బేగం, లక్ష్మమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది :ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ముదిరాజ్ ల సంక్షేమానికి కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని కోటకదిర గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కులమతాలకు అతీతంగా సముచితమైన స్థానం,ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ ల ను గత ప్రభుత్వం విస్మరించిందని, ఇన్ని సంవత్సరాలు గా వారికి ఒక భవనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ముదిరాజ్ అభివృద్ధికి కట్టుబడి వారికి అన్ని విధాలా ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏ కులంవారైనా, ఏమతం వారైనా కేవలం కులవృత్తులనే కాకుండా మీ పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించాలని ఆయన సూచించారు. ఈ భవనాన్ని గ్రామంలో అందరికి ఏ అవసరం వచ్చినా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రామంలో అన్నద మ్ముల్లాగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి, ముకుంద రమేష్ , మాధవ రెడ్డి, గోవింద్ యాదవ్, ఆశన్న ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, గూడెం రామచంద్రయ్య,అనిల్‌రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాలి

-పాలమూరు ఎంపీ డీకే అరుణ

నవతెలంగాణ- మిడ్జిల్

అన్ని వడ్లకు ప్రభుత్వము 500 బోనస్ ఇవ్వాలని, రైతు పండించిన వరి ధాన్యన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముమ్మనూరు, వెలిగొమ్ములలో వరి ధాన్య పంటలను ఎంపీ డీకె అరుణ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, క్షేత్రస్థాయిలో సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు కానీ ఇక్కడ రైతులు 15 రోజులుగా రోడ్లపై ధాన్యంతో వెయిట్ చేస్తున్నారు తేమ శాతం , తాలు పేరుతో అదికారులు ఇబ్బందులు పెడుతున్నార. లోకల్ మిల్లర్లు వచ్చి గ్రేడింగ్ చేయించుకోవాలి ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతానని రైతులకు హామీ ఇచ్చారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో గోనె సంచులు, టార్పన్ లు, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఉండేలా చూడాలి అని తెలిపారు.అప్పుడు అన్నింటికి పంటలకు రూ. 500 బోనస్ అన్నారు ఇప్పుడు సన్నాలకు మాత్రమే బోనస్ అంటున్నారని విమర్శించారు.దోపిడీకి తెలంగాణ ప్రభుత్వం మోడల్ గా మారిం దన్నారు.తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు భాస్కర్ భాస్కర్ ,వాసుదేవ్, నాయకులు శేఖర్ రెడ్డి, బాలరాజు, కృష్ణయ్య,రమేష్ గౌడ్, బాలు, పట్నం జంగయ్య, శేఖర్, లక్ష్మణ్, అంజనేయులు, మల్లేష్ ,నవీన్ ,అరవింద్, హరికృష్ణ, నారాయణ ,అనిల్,దేవేందర్, చెన్నయ్య,పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఒకటే ఫిర్యాదు

-ఎంపీడీవో జయరాం నాయక్



నవతెలంగాణ- నవాబ్ పేట.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని ఎంపీడీవో జయ రాం నాయక్ అన్నారు. సోమ వారం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో జయరాం నాయక్ అధ్యక్షతన కొనసాగుతున్న ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా ప్రజ లు తమ సమస్యలను పరిష్క రిం చాలని కోరుతూ ఒకటే ఫిర్యాదు అందింది అని తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా లల్లో ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించడానికి ఈ కార్యక్ర మం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది అని సూచించారు.కావున తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి మండల అధికారి అందు బాటులో ఉంచామని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహ శీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓజ్యోతి ఎంఆర్‌ఐ జనార్ధన్ ఎక్సైజ్ అధికారులు ఇంజినీర్లు షమీ ఉల్లాఖాన్ ,అధికారులు పాల్గొన్నారు.

బీఎస్ఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని బహుజన నిర్మాణ సమితి ఆధ్వర్యంలో సోమవారం అమ్మపల్లి గ్రామంలో బిఎస్ఎస్ జెండాను అపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బహుజన విమాన సమితి పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దం.శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు.ఈ రాష్ట్రంలో 93 శాతం ఉన్న ఎస్సీఎస్టీ, బీసీ కులాల ల రాజ్య స్థాపన కోసం బీఎస్ఎస్ పని చేస్తుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో బీఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో పండించిన వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతు వేదికల వద్దనే డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని ఉదిత్యాలలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయనమాట్లాడుతూ రైతులు మధ్య దళారుల వద్ద మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎలాంటి అవిధుడుకులు లేకుండా రైతుల ఖాతాలో ప్రభుత్వం తమ డబ్బులను జమ చేస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, మాజీ సర్పంచ్మల్లేష్ యాదవ్.సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్యయాదవ్. మాజీ ఎంపీటీసీ వి శరణమయ్య శ్రీశైలం యాదవ్. జగన్ పటేల్. పిఏసిఎస్ కార్యదర్శి శ్యాంసుందర్ ఉన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామంలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీలు, సర్పంచులు, యువ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లాలో డీజేల వినియోగం నిషేధం

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వనపర్తి జిల్లాలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం సంయుక్తంగా ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో ఊరేగింపుల్లో డీజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ , ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

ఆలయ భూమిని కాపాడండి

- తాసీల్దార్‌కు ఆలయ పరిరక్షణ సమితి వినతి



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ భూమిని కాపాడాలని ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోసెల బాలస్వామి డిమాండ్ చేశారు. సోమవారం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది కుటుంబాల జీవనోపాధికి ఆధా రమైన సంత స్థలాన్ని కాపాడాలన్నారు. అనంతరం తాసీల్దార్ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు, గుత్తేదారులు, రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సర్వేలో ఏ ఇంటిని వదిలిపెట్టొద్దు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటినీ వదిలిపెట్టకుండా పకడ్బందీగా సర్వే చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరం నుంచి తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక్క ఇంటిని వదల కుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇండ్లు సర్వే పూర్తి చేసింది ప్రతి రోజు సాయంత్రం 5:30 లోపు స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నిర్ణీత గడువులో పూర్తి చే యాల్సి ఉంటుందని అందువల్ల ఎవరైనా ఎన్యుమరేటర్ ఒక రోజు రాని పక్షంలో అతని స్థానంలో రిజర్వులో ఉన్న ఎన్యుమరేటర్‌ను పంపించి సర్వే చేయించాలని ఆదేశించారు. కుటుంబ వివరాలు పూర్తి చేసిన ఫారం ఎవరి చేతికి ఇవ్వరాదని, ఫోటో తీసుకోవడం, లేదా జిరాక్స్ తీసుకోవడం వంటివి చేయరాదని వాటిని చాల జాగ్రత్తగా ఎంపీడీఓ కస్టడీలో ఉంచాలని ఆదేశించారు. ఎవరైనా ఎన్యుమరేటర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్దేశించిన సమయానికి విజయవంతంగా ప్రారంభించినందుకు అధికారులను కలక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈఓ యాదయ్య, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

అనుమతి లేనిదే సెలవులు తీసుకోవద్దు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది అనుమతి లేనిదే సెలవు తీసుకోడానికి వీలు లేదని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో కుటుంబ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తి చేసిన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎన్యు మరేటర్ బ్లాక్ కు ఒక ఏన్యుమరెటర్ ఖచ్చితంగా ఉండే విధంగా చూడాలని సి.పి. ఒ ను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1324 ఈబి లుగా గుర్తించడం జరిగిందని, ఇందులో 154793 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ప్రతి ఈ.బి కి ఒక ఎన్యుమరెటర్ ను నియమించినట్లు సి.పి.ఒ భూపాల్ రెడ్డి వివరించారు. సోమవారం సాయంత్రం వరకు 30,517 కుటుంబాల సర్వే పూర్తైందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎన్యుమరెటర్ రోజుకు కనీసం 10 కుటుంబాలు సర్వే పూర్తి చేయాలని, తన అనుమతి లేకుండా ఎన్యూమరెటర్లు సెలవుపై వెళ్లడానికి వీలు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, సీపీఓ భూపాల్ రెడ్డి, సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏఓ భానుప్రకాష్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నగదు చెల్లింపులు త్వరగా చేయాలి

రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో పీపీసీలలో ధాన్యం కొనుగోళ్ల అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డీఎం వైపీ.రమేష్, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, వ్యవసాయాధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, డిసీఓ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని ప్రీతిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ- మదనపురం

మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కుర్వ మంజుల, సుదర్శన్ కూతురు కుర్వ ప్రీతి ఇటీవల నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రీతి ని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మదనాపుర మార్కెట్ వైస్ చైర్మ న్ తిరుపతిరెడ్డి, నాయకులు మహదేవ్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, సాయి బాబా, శ్రీధర్‌రెడ్డి,మహేందర్, దేవేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అధికారం పోయినా అహంకారం తగ్గలే

నవతెలంగాణ- వనపర్తి

కేటీఆర్‌కు అధికారం పోయినా అహంకారం తగ్గలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ హెచ్చరించారు. కులగణపై మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. కులగణపై దేశవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై రెచ్చగొట్టే వాక్యాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా అనుకుంటే రుచి చూపిస్తామని కొంకి వెంకటేష్ ఘాటుగా స్పందించారు.

సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల పరిధిలోని రామన్‌పాడు గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు పీసీసీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి అంజద్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు. రామన్‌పాడు గ్రామంలోని రేషన్ షాపుకు 50 క్వింటాళ్ల బియ్యం రావాల్సి ఉండగా ఆరు సంవత్సరాలుగా ప్రతినెల 35 క్వింటాళ్ల బియ్యం రావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ,రామన్ పాడ్ గ్రామం నుంచి ప్రాజెక్ట్ మీదుగా ఆత్మకూర్ వైపుకు వెళ్లే దారి అస్తవ్యస్తంగా ఉందని వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించగా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డీవో, తహసీల్దార్, ఆర్‌డబ్ల్యూఎస్, పీజేపీ అధికారులకు వివరించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారన్నారు.

కార్పొరేట్లకు మేలు చేస్తే సహించేది లేదు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, జాన్‌వెస్లీ
- రెండో రోజు కొనసాగిన జిల్లా మహాసభలు
- అమరవీరులకు జోహార్లర్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టీ.సాగర్



తీర్మాణం చదువుతున్న జిల్లా కార్యదర్శి జబ్బార్

నవతెలంగాణ -వీపనగండ్ల

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్లకు మేలు చేస్తే సయించేది లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, జాన్‌వెస్లీ అన్నారు. వీపనగండ్ల మండల కేం ద్రంలో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలు సోమవారం రెండో రోజు కొనసాగాయి. మహా సభల సందర్భంగా వీపనగండ్ల మాజీ ఉప సర్పంచ్ పెదరాముడు సీపీఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంతర్జాతీయ, జాతీయ అమరవీరులు, నాయకులకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టీ.సాగర్, రాష్ట్ర నాయకులు భూపాల్, వెంకట్ రాములు, కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్, సీనియర్ నాయకులు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంత రం నిర్వహించిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు సంతాప తీర్మానాన్ని ప్రవే శపెట్టారు. సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆం జనేయులు, ఏ.లక్ష్మి, బాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టీ.సాగర్, జాన్‌వెస్లీ మాట్లాడుతూ ప్రపంచంలో కార్మిక వర్గం తమ జీతాల పెంపు కోసం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కా రం కోసం ఆందోళన పోరాటాలు చేయడం జరుగుతుంద న్నారు. అమెరికా ఆధిపత్యానికి బీటలు పడుతున్నాయన్నా రు. శ్రీలంకలో వామపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇతర దేశాల్లోయ కూడా వామపక్షాల వైపు మళ్లీ అడుగులు పడుతున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక తమ విధానాలను యధావిదంగా అవలంభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేరళ ప్రభుత్వం జమిలి ఎన్నికలకు వ్యతిరేకమని చట్టం చేయడం జరిగిందన్నారు. హిందూ మతాన్ని, మత ఉన్మాదాన్ని పెంచి పోషించేందుకు ఆర్ ఎస్ఎస్ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. దేశంలో ప్రశ్నించే మేధావులపై, జర్నలిస్టులపై దాడులు చేసి, కేసులు పెట్టి భయాందోళనకు గురి చేస్తుందన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ విధానాలు తీసుకురావడానికి లౌకిక పార్టీలతో ఒక వేదిక తీసుకురావడానికి వామపక్షాలు కృషి చేయడం జరుగుతుందన్నారు. నారాయణపేట, కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ మంత్రివర్గంలో ఉన్న మంత్రికి కాంట్రాక్టు పనులు అప్పగించడం జరిగిందన్నారు. ప్రజలను మభ్య పెట్టి సమస్యలు పరిష్కరించకుండా కాంట్రాక్టర్లకు మేలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీపనగండ్లలో నిర్వహించే మహాసభలు ఉమ్మడి జిల్లా పార్టీ అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ మాట్లాడుతూ గతంలో పార్టీ రెండో మహా సభలను అమరచింత పట్టణంలో నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలో రైతులు, కూలీలు కార్మికుల, ప్రజల సమస్యల పరిష్కార కోసం పోరాటాలు నిర్వహించి కొన్ని సాధించుకున్నామన్నారు. స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు కావొస్తున్నా నేటికీ పాలకులు 100 శాతం అక్షరాస్యత సాధించలేకపోయారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిధులు కేటాయించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయన్నారు. దళిత, గిరిజనులు, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టే పోరాటాల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభల్లో ప్రజానాట్య మండలి మహిళా కళాకారులు ఆటాపాటలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెసీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకట్ రాములు, కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు బాల్యానాయక్, రాజు, కృష్ణయ్య మహబూబ్ బాషా, పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి తుంకుంట భాస్కర్‌రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయి లీల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, మండల నాయకులు ఆర్.మౌలాలి, సీహెచ్ .వెంకటయ్య, వి.కృష్ణయ్య, మురళి, ఆశన్న ఈశ్వర్, రవి ప్రసాద్, ఖాజా హుస్సేన్, నిరంజన్, బాలగౌడ్, బాలస్వామి, రామన్‌గౌడ్, బత్తుల రాముడు, ఎం.వెంకటస్వామి, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.





అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం రాష్ట్ర నాయకులు



నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

ఆజాద్ జీవితం అందరికీ ఆదర్శం

కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం అందరికి ఆదర్శమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని చెప్పారు. సమైక్యతా వాది ఆజాద్ మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్స్ బి.వెంకటేశ్వర్లు, నక్క రాములు, సుమిత్ర యాదగిరి, ఎండి.రహీం, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యాంపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొంబాయి మన్నెంకొండ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌలానా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ లతీఫ్, ఆర్‌బి.గౌడ్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఎన్.రాజసింహారెడ్డి, కార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ఎంఏ.సలీం, ప్రకాష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య, రంజిత్, రఘు యాదవ్, జాంగిర్, బోయ మురళి, ప్రకాష్, ఆర్‌జె కిరణ్, పి.మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



మౌలానా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో..

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం జయంతి మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్పులకు ఆద్యుడన్నారు. ఆయన మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌తో కలిసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. నిమ్నకులాల హక్కులకోసం రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో ఆజాద్ పాల్గొన్నాడన్నారు. మానసిక శారీరక దివ్యాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలను ఇంకా అనేక సామాజిక సేవా దృక్పథంతో విద్యా సంస్థలను స్థాపించిన దీశాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజ చారి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్ననాయుడు, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, ముస్లిం మైనారిటీ జిల్లా నాయకుడు బాలేమియా, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు కిరణ్, రాముచారి, రమేష్ చారి, మురళీధర్‌చారి, లింగమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక కృషి చేశారని మండల విద్యాధికారి షేక్ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని మానవ వనరుల కార్యాలయంలో సోమవారం మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఆర్పీ జనార్ధన్‌గౌడ్, ఎంఐఎస్ రాజేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. అనంతరం గాంధీ చౌక్‌లో మౌలానా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు జుబేర్, కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, నల్లగొండ శ్రీనివాసులు ,పరమేష్, తులసిరాజు, జమాల్, ఉస్మాన్, ఫెరోజ్, ఇమ్రాన్, షంశీద్, తదితరులు పాల్గొన్నారు..



నివాళులర్పిస్తున్న స్ఫూర్తి వేదిక నాయకులు



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు..



మదనాపురంలో..

శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో సోమవారం జరిగిన పలు శుభ కార్యాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రామపురం మాజీ సర్పంచ్ గోపాల్ గృహప్రవేశం, డబల్ బెడ్ రూం సముదాయంలో బీఆర్ఎస్ కార్యకర్త బజారు బాలకృష్ణ గృహప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పెబ్బేరు పట్టణ మైనార్టీ నాయకులు మాజిద్ జన్మదిన వేడుకల్లో నిరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వనం రాములు, కర్రెస్వామి, పెద్దింటి వెంకటేష్, దిలీప్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సత్యారెడ్డి, ఆంజనేయులు సాగర్, వేణుగోపాల్ డాక్టర్, రాజశేఖర్, శంకర్ నాయుడు, విశ్వరూపం, సందీప్ రెడ్డి, వేణుగోపాల్, రమేష్, మధు అంజి, సొప్పరి బీచుపల్లి, మన్యం, వడ్డె శీను, నరేష్, శేఖర్ గౌడ్, సంతోష్, కె.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-పెబ్బేరు

బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కళాకారుడు వీ.వెంకటన్న గౌడ్‌ను సోమవారం రాష్ట్ర కావలికారుల సంఘం నాయకుడు, న్యాయవాది కావలి గోవింద నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వెంకటయ్య గౌడ్ మును ముందు ఎన్నో పదవులు పొంది రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆంజనేయులు, చెన్నకేశవులు, మన్యం తదితరులు పాల్గొన్నారు.

కుర్చీల వితరణ

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలోని గ్రామీణ వైద్యుల సంఘానికి సరోజినీ దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి 50 కుర్చీలు అందజేసినట్లు గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు కేఎం.భాష సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డికి గ్రామీణ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దగూడెం సమీపంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దొడ్డి వెంకటేష్, నరసింహగౌడ్ కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సుల్తాన్ అలీ, మధుకర్ రెడ్డి, సత్య శిలారెడ్డి ద్వారా రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయ కులు సుల్తాన్ అలీ, అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

విజయ డైరీ ఎండీకి ఘన సన్మానం..

నవతెలంగాణ – ఊరుకొండ



విజయ డైరీ నూతన ఎండిగా పదవి బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధు సూదన్ రెడ్డి ఆకాంక్షించారు. సోమ వారం విజయ డెయిరీ నూతన ఎండి చంద్రశేఖర్ రెడ్డిని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ – తిమ్మాజిపేట



లండన్ వేదికగా జరిగిన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ కార్యక్రమాన్ని విజయ వంతంగా ముగించుకొని స్వదేశానికి వచ్చిన నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచు కుల్ల రాజేష్ రెడ్డిని హైదరాబాదులోని వారి స్వగృహంలో సోమవారం తిమ్మాజి పేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయ కులు దేవస్వామి ముబారక్ లు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ బాబా ఉన్నారు.

పది పరీక్ష రుసుంను నిర్ణీత గడువులోగా చెల్లించాలి : డీఈఓ

నవతెలంగాణ కందనూలు



పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించిన వివరాల ప్రకారం పరీక్షల రుసుం చెల్లింపుల విషయంలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారని, రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకోవచ్చని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో చదువుతున్న 10వ విద్యార్థులకు ఆయా తేదీలను తెలియపరచి, అపరాధ రుసుము లేకుండా ఈనెల 18వ తేదీలోగా పరీక్షల రుసుము చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయఇూలని, వెంటనే పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు పరిచి, జిల్లా పరీక్షల విభాగానికి అందజేయాలని డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

దోషులను శిక్షించాలని
పోలీస్ స్టేషన్ వద్ద గిరిజనుల హల్ చల్..

నవతెలంగాణ– వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని ఎంజి కాలనీ తండాలో గత నాలుగు రోజుల క్రితం రాత్లవత్ రాజు దారుణ హత్యకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని తండా గిరిజనులు సోమవారం వెల్దండ పోలీస్ స్టేషన్ వద్ద హల్ చల్ చేశారు. మృతుడు రాజు హత్య సంఘటనపై పోలీసులు పలువురిని అను మానితులను పోలీస్ స్టేషన్లో ఎంక్వయిరీ చేస్తున్నారని అనుమానంతో , ఎంజి కాలనీ తండాకు చెందిన ఒక వ్యక్తి ప్రమేయంతో జరిగిందని ఆరోపిస్తూ తండా వాసులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ చేరుకుని శ్రీశైలం – హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా చేసేందుకు ప్రయత్నిస్తుండగా వెల్దండ సిఐ విష్ణు వర్ధన్ రెడ్డి , ఎస్సై కురుమూర్తి లు అక్కడకు చేరుకొని మృతుడు రాజు హత్యకు సంబంధించి విచారణ జరుగుతుందని దోషులు ను పట్టుకొని శిక్షపడేలా ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడంతో గిరిజనులు ధర్నా ప్రయత్నాన్ని విరమించు కున్నారు.మృతుడు రాజు హత్య కేసుకు సంబంధించి రాజు భార్య మరో ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

కల్వరాల నరసింహకు సన్మానం

నవతెలంగాణ – కొల్లాపూర్ రూరల్



పర్యాటక శాఖ అధికారిగా మొదటి సారిగా సింగోటం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసిం హని దేవస్థాన ప్రధాన పూజరిని సన్మాని ంచారు.ఈ సందర్భంగా కల్వరాల నరసింహ మాట్లాడుతూ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సింగోటం గ్రామాన్ని పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

నవతెలంగాణ– తెలకపల్లి

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆలేరు గ్రామానికి చెందిన బీరగాళ్ల రాము ,పుష్పలత భార్యాభర్తలు ఇద్దరు ఈనెల 10న తన ద్విచక్ర వాహనంపై నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి సొంత పనిపై వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా మండల పరిధిలోని కమ్మారెడ్డి పల్లి గ్రామ గేటు దగ్గర ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో రాము ,పుష్పలతలకు తీవ్ర గాయాలు అయ్యి పుష్పల అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన రాము చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు.మృతురాలు మరిది బీరగాళ్ల మల్లయ్య సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

బసవోజు దేవేంద్రాచారికీ విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డు

- న్యూ ఢిల్లీ లో 13న అవార్డు ప్రదానం..

నవతెలంగాణ– కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన బసవోజు దేవేంద్రాచారి విద్యారంగం విద్యార్థుల విద్యా కోసం కొత్త మార్పులతో (విజువల్ అండ్ విజుబుల్) వి.వి– రిసెర్చ్ ఎడ్యుకేషన్ పేరుతో చేస్తున్న ఆవిష్కరణలకు –రిసెర్చ్ విద్యా పార్క్ మరియు ఆట ఆడుతూ చదువు ప్రాక్టీస్ చేసుకొనేందుకు చేసిన మల్టీ గ్యాలరీ క్యారం బోర్డు ,విద్యా రంగంలో చేస్తున్న సేవల కు గుర్తింపు గా విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈనెల 13న ఢిల్లీలోని అంబేద్కర్ భవన్ లో జరిగే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు.

విద్యుత్ ఎంప్లాయిస్ 327 కల్వకుర్తి సబ్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి సబ్ డివిజన్ విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ నూతన కార్యవర్గాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తోపాటు జిల్లా నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీధర్ ఆచారి, శ్రీనివాసరాజు, రాఘవేందర్ తదితర ముఖ్య నాయకుల సమక్షంలో కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. సబ్ డివిజన్ అధ్యక్షులుగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా వరప్రసాద్, కోశాధికారిగా కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్వాతి లను ఏకగ్రీవంగా అనుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందించారు. కల్వకుర్తి సబ్ డివిజన్ లో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ తెలిపారు.

వృద్ధుల పింఛన్ సొమ్ము వెంటనే విడుదల చేయాలి



అచ్చంపేట : వృద్ధుల పింఛన్ సొమ్ము ప్రభుత్వం వెంటనే విడుదల చేయా లని సీని యర్ సిటిజన్ సంఘం అచ్చంపేట అధ్యక్షులు కృష్ణయ్య డిమా ండ్ చేస్తున్నారు. కేవలం పింఛన్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వృద్ధుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రతి నెల మెడిసిన్ ఇంటి నిర్వహణ ఖరలకు వృద్ధులు కచ్చితంగా పింఛన్ పై ఆధారపడతారు. ప్రభుత్వం పింఛన్ సొమ్ము పై నిర్లక్ష్యం చేయడం వల్ల వివిధ గ్రామాలలోని వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెలలో ఒక తేదీని నిర్ణయించి ఆ తేదీ ప్రకారంగా పింఛన్ సొమ్ము విడుదల చేస్తే బాగుంటుందన్నారు.

పట్టా భూమిలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలంటూ కలెక్టర్ కు వినతి..

నవతెలంగాణ – ఊరుకొండ



తమ పేరు మీద పట్టా ఉన్న వ్యవసాయ భూమిలో రెడ్యాతండాకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ప్లాట్లు ఏర్పాటు చేసి ఇండ్లు నిర్మించుకుంటున్నారని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన తిరుమణి కలమ్మ, తిరుమణి బొందయ్య గౌడ్ లు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదు చేశారు. గత 1980 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఊరుకొండ పేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 186/6ఏ, 186/6బి, 186/6సీ లలో కళమ్మ పేరు మీద 1ఎకరా 4గుంటలు, బొందయ్య గౌడ్ పేరుమీద 0–22 గుంటలు తమకు పట్టా ఇచ్చినారని.. మా వ్యవసాయ భూమిలో రెడ్యాతండాకు చెందిన అక్రమంగా ప్లాట్లు ఏర్పాటు చేసి ఇండ్లు నిర్మించు కున్నారని.. గతంలో కూడా తాము పొట్టకూటి కోసం వలస వెళ్లగా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా వ్యవసాయ భూమిలో మొక్కలు నాటారని వినతిలో పేర్కొన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారుల ఆదేశానుసారం ఆర్డీవోకు, ఊరుకొండ తహసీల్దార్ కు, స్థానిక ఎస్సై కి ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు కలమ్మ, బొందయ్యలు తెలిపారు.

ఇళ్ల లబ్ధిదారులను క్రమబద్ధీకరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దన్ పర్వతాలు
- ఇంటి నెంబర్లు కేటాయించాలి
- కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ కాలనీవాసులు ధర్నా

నవ తెలంగాణ– కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న ఇళ్ల లబ్దిదారులను క్రమబద్ధీకరించాలని వారికి ఇంటి నెంబర్ కేటాయించాలనిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వర్దన్ పర్వతాలు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పట్టి ఇళ్లస్థలాల పోరాటం నిర్వహిస్తే ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 110 గజాల చొప్పున కేటాయించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు చాలామంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటూ తమ జీవితాన్ని కొనసా గిస్తున్నారు. అందులో భాగంగా అనేక సందర్భాలల్లో కాలనీలలో ఉంటున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రోడ్లు మంచినీటి సౌకర్యం పాఠశాలప్రైమరీ హెల్త్ సెంటర్ దేవాలయం అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని చెత్త బండి కూడా తమ కాలనీకి రావడం లేదని ఎన్నో సందర్భా లలో అధికారులకు వినతి పత్రం ఇచ్చిన సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. సమస్యల సుడిగుండాల్లో నరకయాతన పడుతూ రోడ్లు సరిగా ఉన్నా లేకపోయినా అనేక కష్టాలు అనుభవిస్తూ గత 25 సంవత్సరాలుగా అదే కాలనీలో ఉంటూ లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసుకుంటే ఇప్పుడు మాత్రం రెవెన్యూ అధికారులు ఈ భూమి అమ్మడానికి కొనడానికి వీలులేదని అట్టి వాటిని స్వాధీనం చేసుకుంటా మని అధికారులు చెప్పి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఈ నోటీసులు ఆధారంగా 25వ తేదీ నుంచి నోటీసులు పంపించడం 15 రోజులలోపు వాటికి సంజాయిషీ రాసి ఇవ్వమని చెప్పడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాస ముంటున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని వాటికి ఇంటి నెం బర్స్ కేటాయించాలని కాలనీలో కనీస సౌకర్యాలు జా యింట్ కలెక్టర్కు విన్నవించగా వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత ,మండల కార్యదర్శి పొదిల రామయ్య ,మండల కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్ ,రవి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, వెంకటేష్ ,కురుమయ్య ,కాలనీవాసులు అంబేద్కర్ ,వెంకటయ్య ,కృష్ణయ్య ,బాలయ్య, లక్ష్మయ్య సైదమ్మమురళి జ్యోతి వెంకటమ్మ కృష్ణమ్మ అలివేల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యతను తగ్గించి,అధికారులు సమన్వయంతో పని చేయాలి

నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

నవతెలంగాణ – కందనూలు

నిరక్షరాస్యతను తగ్గించడంతోపాటు ఆధునిక సాంకేతిక అక్షరాస్యత దిశగా ప్రజలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక రూపొందించిన 'న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం' (ఎన్ఐఎల్పీ–ఉల్లాస్) కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమ అమలు పై వివిధ శాఖల జిల్లా అధికా రులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లాలో 27,174 మంది నిరక్షరా స్యులను మొదటి దశలో గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో 10870 మంది పురుషులు 16304 మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో చదువురాని వారికి కనీస విద్యా బుద్ధులు నేర్పించడం, మారుతున్న కాలానికనుగుణంగా మార్పులు తీసుకురావాలన్నది ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశి ంచారు. చదువు చెప్పేందుకు వాలంటీర్ల ఎంపిక, తదితర వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షా సమా వేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. .సాయంత్రం వేళ, ఆదివారాలు, సెలవుల రోజుల్లో గ్రామాల్లో, వార్డుల పరిధిలోని గ్రామపంచాయతీ, రైతువేదిక, అంగన్వాడీ కేంద్రాలు, యువజన, వివిధ సంఘ భవనాలు, పాఠశాలలు తదితర చోట్లలో బోధిస్తారని,వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారని, ప్రభుత్వమే అవసరమైన పాఠ్య, రాత పుస్తకాలు, పెన్నులు తదితర సామగ్రిని సరఫరా చేయనుందని తెలిపారు. నిర్వహణను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వాలంటీర్లు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా ప్రశంసా ధ్రువపత్రాలను అందజేయనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ ప్రజావాణిలో 07 ఫిర్యాదులు

పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 07 ఫిర్యాదు దారులు వచ్చారు, ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి



అచ్చంపేట : ప్రభుత్వ వసతి గృహా లలో చదువుకుంటున్న విద్యా ర్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహా రాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణం లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మౌలానా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆస్కార విద్యార్థుల సమస్యల గురించి నిర్లక్ష్యం చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ గంగా పురం రాజేందర్, స్థానిక ప్రజా ప్రతిని ధులు, ,నాయకులు కార్యకర్తలు అభి మానులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మినుము పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ– కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండల పరిధిలోగల ఎల్లూరు గ్రామంలో రైతులకు సంబం ధించిన మినుము పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పంటలను ఆశిస్తున్న తెగుళ్ల మరియు పురుగులపై రైతులకు ఏ మందులు పిచికారి చేస్తే బాగుంటుందని అవగాహన కల్పించారు. అందులో భాగంగామినుముల పంటలో ప్రస్తుతము పెనుబంక,పొగాకు లాదెపురుగు, సెనగ పచ్చ పురుగు, బూడిద తెగులు ఆశిస్తుందని అన్నారు. అయితే.పెనుబంక నివారణకు థయోమెతఆక్సం 100 గ్రామ్స్/ఎకరానికి. సెనగ పచ్చ పురుగు, లాదె పురుగు నివారణకు ప్లేతొరా 350 ఎం.ఎల్/ఎకరానికి.బూడిద తెగులు నివారణకు నేటివో 100 గ్రామ్స్/ఎకరానికి స్ప్రే చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏ ఈ ఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ– కందనూలు



ఐకెపి వివో ఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఐకెపి వివో ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ అన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల దీక్షను ప్రారంభించాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి డబ్బులను అధికారులు స్వాహా చేసే పరిస్థితి ఉన్నదని ఐకెపి వివో లకు అందించాల్సిన కమిషన్ను ఉన్నత అధికారులు తీసుకుంటున్నారని అన్నారు. వీవోఏలకు 20వేల కనీస వేతనం అందించాలని ఇన్సూరెన్స్ 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సుమలత గౌరవ అధ్యక్షులు పర్వతాలు అయిద్వ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే గీత ,సీఐటీయూ జిల్లా జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రామయ్య, యూనియన్ నాయకులు అంజయ్య, దేవన్న ,మల్లేష్ ,సుమతి రామస్వామి, జంగయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

ధనలక్ష్మిగా మహాలక్ష్మి పథకం

- కండక్టర్ బ్రాండ్ అంబాజిడార్
- ప్రగతి చక్రాల అవార్డులతో ప్రోత్సాహం
- నాగర్‌కర్నూల్ డిఎం యాదయ్య

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని ధనలక్ష్మి పథకంగా మార్చుకుంటున్నాం. ఆర్టీసీ మనగడకు కండక్టర్ బ్రాండ్ అంబాజిడర్. ప్రగతి చక్రాల అవార్డులతో సిబ్బందిని ప్రోత్సహిస్తున్నాం. అధిక ఆదాయం వచ్చే రూట్లను బంగారు ఘనులుగా గుర్తించి సంస్థను ఆర్థికంగా రాష్ట్రంలోనే ముందు వరసలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నాం.ఆర్టీసీ బలోపేతానికి సిబ్బంది సేవలకు ప్రజల సహకారం తోడయితే సంస్థ బలోపేతం అవుతుందని నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య అన్నారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ–మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : ఆర్టీసీ బలోపేతానికి మీరు చేస్తున్న కృషి ఏమిటి ?

డీఎం : ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేయడానికి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక సిబ్బంది కృషి చేస్తున్నారు.ముఖ్యంగా కండక్టర్, డ్రైవర్ సంస్థకు రెండు కళ్లవంటి వారు. వీరు సంస్థకు ఆర్థికంగా మూలాలు. మన సంస్థకు సంబం ధించినంత వరకు ప్రయాణికుడు అతిముఖ్యమైన వ్యక్తి అతను మనపై ఆదారపడి లేడు అతనిపైనే మనం ఆధారపడి ఉన్నాం. మహాత్మగాంధి సూక్తిని నమ్మి ఆయన బాటలో సంస్థను నడిపిస్తున్నాం.

నవతెలంగాణ : డిపో పరిధిలో బస్సులు, కిలోమీటర్లు విషయాలు వివరించండి ?

డీఎం : నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో పరిధిలో 53 సంస్థ బస్సులు 34 అద్దె బస్సులు నడుస్తున్నాయి. ఐదు సూపర్ లగ్జరీ, 3 డీలక్స్18 ఎక్స్‌ప్రెస్ బస్సులు 27 పల్లెవెలుగులు ప్రతి నిత్యం ప్రయాణికులను చేరవేస్తున్నాయి. ఆదాయంలో రాష్ట్రంలోనే మన డిపో రెండోస్థానంలో ఉంది. ప్రతి రోజు 19 లక్షల ఆదాయాన్ని ప్రయాణికులను చేరవేయడం ద్వారా డిపోకు వస్తోంది. మహాలక్ష్మి మినహాయిస్తే.. ప్రతి రోజు పదిన్నర లక్షల ఆదాయం వస్తోంది. డిపో పరిధిలో 23 రూట్లు ఉన్నాయి. 30,200 కిలోమీటర్లు ప్రతి రోజు తిరిగి సురక్షితంగా 60 వేల ప్రయాణికులను గామ్యాలకు చేర వేస్తున్నాం.సుదూర ప్రాంతం అయిన అరుణాచల్ 14వందల కిలోమీటర్లు, రాజమండ్రి 12వందల కిలోమీటర్లు బస్సులను నడిపిస్తున్నాం.జిల్లాలో మహబూబ్‌నగర్, వనపర్తి, హైదరాబాద్, కొల్లాపూర్ రూట్లను బంగారు ఘనులుగా భావిస్తున్నాం.

నవతెలంగాణ:డిపోలో సిబ్బంది ఎంత మంద ఉన్నారు?మీరు ఎదురుకుంటున్న సమస్యలు ఏమిటి ?

డీఎం :కండక్టర్లు 159 మంది డ్రైవర్లు 83 మంది ఉన్నారు.ఇతరులు 40 మంది వరకు పనిచేస్తున్నారు. ఇంకా మహాలక్ష్మి ద్వారా ప్రయాణికుల సంఖ్య పెరిగింది. బస్సులు పెంచితే ప్రయా జనమే గాక సంస్థకు ఆదాయం వస్తోంది. 14 మంది డ్రైవర్లు, ఇద్దరు కండక్టర్లు అవసర ముం టుంది.ప్రతి నెల ఉద్యోగ విరమణ చేస్తున్నారు.వారి స్థానంలో కొత్తవారిని భర్తీ చేసుకోవాల్సిన అవసరమున్నది.ఎలక్ట్రానిక్ బస్సులు వస్తే.. ఆర్థికంగా మన సంస్థ పరుగులు పెడుతోంది.

నవతెలంగాణ : డిపో పరిధిలో సమస్యలు ఏమైనా ఉన్నాయా ?

డీఎం : డిపో పరిధిలో ఎటువంటి సమస్యలు లేవు. ముఖ్యంగా మహిళా కండక్టర్లకు విశ్రాంతి గదులు టాయిలెట్స్ సౌకర్యం ఉంది. ఆరోగ్య రీత్యా సిబ్బంది విషయంలో ప్రొఫైల్ తయారు చేస్తున్నాం. సిబ్బందితో పాటు కుటుంభ సభ్యులకు ఏలాంటి సమస్య వచ్చినా చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరికైనా అసౌకర్యం కల్గితే వెంటనే మాట్లాడి సరిచేస్తున్నాం.డ్రైవర్లు, కండక్టర్ల ప్రోత్సాహం కోసం ప్రగతి చక్రాల ఆవార్డులను ప్రధానం చేస్తున్నాం.

నవతెలంగాణ : మీ కుటుంభం విద్యాభ్యాసం అభిరుచులు ఏమిటి ?

డీఎం : మాది కేతిపల్లి మండలం ఇనుపాముల గ్రామం. నేను పది ఇంటర్ వరకు నకిరెకల్‌లో చదివాను. డిప్లొమా మాసబ్‌ట్యాంక్‌లో పూర్తి చేశాను. 1993లో కండక్టర్‌గా యాదగిరిగుట్ట, సూర్యపేట లో పనిచేశాను.సూపర్‌వైజర్‌గా 2004లో విధుల్లో చేరాను.2012 అచ్చంపేటలో విధులు నిర్వహించాను. జులై 2024లో డీఎంగా ఉద్యోగోన్నతి పొందాను. మా అమ్మ వెంకమ్మ, నాన్న రామయ్య మాది వ్యవసాయ కూలీ కుటుంభం. నాతోడు ముగ్గురు అక్కలు ఇద్దరు అన్నలు ఉన్నారు. నేనే చొన్నోడిని. నాకు భారత రాజ్యాంగం అంటే మహాఇష్టం. ఆట క్రికెట్, పాట విప్లవ జానపదాలు, కవి శ్రీశ్రీ, ప్రాంతం తెలంగాణ నాకు మాం సాహారం, శాఖాహారం రెండూ ఇష్టమే. అంబేద్కర్ నా ఇష్టమైన నాయకులుగా భావిస్తాను.

నిరంతరం శ్రమించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే

నవతెలంగాణ – తిమ్మాజిపేట



మండలంలోని లక్ష్మీ నాయక్ తాండ, బాజీపూర్, గోరిటతండ తువ్వా బండ తండల రహదారులు ఇటీవల వర్షాలు పడి గుంతల మ యంగా మార డంతో వాహన దారులు ప్రయా ణించడానికి వీలు లేకుండా ఉండ డంతో లక్ష్మీనాయక్ తాండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మూడవ సురేష్ నాయక్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే టిప్పర్లతో మొరం వేయించి రోడ్డును చదును చేయించారు. దీంతో ఆయా తాండాల ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం ప్రజలచే ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే అని అన్నారు.

సర్పంచ్ పదవిని ఎస్సీలకు రిజర్వ్ చేయాలి



నవతెలంగాణ– కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి గ్రామపంచాయతీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవి కోసం ఎస్సీలకు రిజర్వ్ చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కోడేరు మండల కార్యదర్శి శివ శంకర్ వరప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు జనంపల్లి గ్రామపంచాయతీ ఎస్సీలకు రిజర్వు కాలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి జనంపల్లి గ్రామపంచాయతీని ఎస్సీలకు రిజర్వ్ చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కోడేరు మండల కమిటీ డిమాండ్ చేసింది. కోడేరు మండల కేంద్రంలో శివశంకర వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశం చర్చించారు. సమావేశంలో డివైఎఫ్ఐ మండల నాయకులు శ్రీను, ధర్మేంద్ర ,శివ ,రాజు ,పాల్గొనగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ హాజరయ్యారు.

రామ్మోహన్‌రావు జన్మదిన వేడుక

నవతెలంగాణ– కోడేరు



కోడేరు మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు జన్మదిన వేడు కలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావ్ జన్మదిన సందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను శాలువాల తో సన్మానించారు. కోడేరు మండల అభివృద్ధి ప్రదాత అని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను కొనియాడారు. మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు ఆధ్వర్యంలోనే మండల కేంద్రానికి కాలేజీ, మోడల్ స్కూలు, గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల లు నెలకొల్పబడ్డాయని వారు కొని యాడారు. కాంగ్రెస్ సమక్షంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు కేక్ కట్ చేశారు అనంతరం వారి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

నేడు మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటన...

నవతెలంగాణ– వెల్దండ

వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పర్యటించ నున్నట్లు సోమవారం వెల్దండ ఎంఈఓ చంద్రుడు తెలిపారు. మంగళ వారం ఉదయం మండ లంలోని వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలలో తనిఖీలు నిర్వహించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండల అధికారులు అందరూ నిర్ణీత సమయానికి హాజరై పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం నవంబర్ 12, 2024 www.navatelangana.com

ఫోక్సో కేసులో..
నిందితుడికి 21 సం జైలు శిక్ష

- డీఎస్పీ నల్లపు లింగయ్య



నవ తెలంగాణ - నారాయణపేట

ఫోక్సో కేసులో నిందితుడికి 21 సం జైలు శిక్ష , రూ.21 వేల జరిమానా విధించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గ్రామం, మా కూతురు ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో సెలవు దినాల్లో ఇంటికి వచ్చి పొలం దగ్గరకు వెళ్లగా గుండ్ల అశోక్ తండ్రి గుండ్ల కురుమన్న (34) పొలం దగ్గర ఒంటరిగా ఉన్న మా అమ్మాయికి మాయమాటలు చెప్పి నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఒంటరిగా ఉన్న అమ్మాయిని అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా తెలిపినచో చంపేస్తానని అమ్మాయిని బెదిరించినట్లు అమ్మాయి తల్లిదండ్రులకు తెలిపింది. అంతకుముందు కడుపునొప్పి వస్తుందని అమ్మాయి తల్లిదండ్రులకు తెలుపగా మక్తల్‌లోని ప్రయివేట్ హాస్పిటల్ లో డాక్టర్ కు చూయించారు. డాక్టర్ వైద్య పరీక్షలు చేసిన అనంతరం డాక్టర్ మాట్లాడుతూ అమ్మాయి 7 నెలల గర్భవతి అని తెలుపగా అమ్మాయిని ఇంటికి తీసుకొని వచ్చి విచారించగా గుండ్ల అశోక్ తండ్రి గుండ్ల కుర్మన్న వయస్సు 34 సం.లు, చిన్న గోప్లాపూర్ గ్రామం, మక్తల్ మండలానికి చెందిన వ్యక్తి సంవత్సరం పాటు అత్యాచారం చేశాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బలవంతంగా మా కూతురిని బెదిరించి అత్యాచారం చేసిన గుండ్ల అశోక్ పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని 30.11.2020న మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు పై అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా, అప్పటి మక్తల్ సీఐ శంకర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు.. సాక్షులను కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ బి.కృష్ణయ్య గౌడ్, సిడిఓ లు ఎండి కబీర్, భీమ్ రాజు లు సాక్షులను ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసి క్యూటర్లు విజయ శ్రీధర్, ఆకుల బాలప్ప లు వాదనలు వినిపించగా సోమవారం 11.11.2024 నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఫస్ట్ ట్రాక్ ఫోక్సో కోర్టు ఇన్చార్జి అబ్దుల్ రఫీ నిందితుని పై నేరము నిరూపణ అయినందున అతనికి చట్ట ప్రకారం 21 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.21 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. బాధితురాలికి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పును వెలువరించారని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను డీఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన డీఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో నారాయణపేట సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 5 ఫిర్యాదులు వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. అర్జీదారులతో డీఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పం దించి బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడడం జరుగుతోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి, పై ఆఫీసులకు వచ్చే ఫిర్యాదు దారులు మధ్య వర్తులని తీసుకు రావద్దని, బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ కోరారు.

' అమ్మాయిలను రక్షిద్దాం.. అమ్మాయిలను చదివిద్దాం '



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మణికంఠ జూనియర్ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.అమ్మాయిలను రక్షిద్దాం అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతిఒక్కరూ చదువుకునే విధంగా చుడాలని జెండర్ స్పెషలిస్ట్ అనిత అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 121,181,100 పై వివరించారు. బాల్యవివాహాలు అరికట్టాలని, సోషల్ మీ డియా దుష్ప్రభావాలు వివరించారు. కళశాల ప్రిన్సిపాల్ ఎండీ.అన్సారీ మా ట్లాడుతూ నేటి సమాజంలో విద్య ఆవశ్యకత, అమ్మాయిలు శారీరకంగా, మాన సికంగా ధృఢంగా ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత జీవితాన్ని ఏర్పర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ నరసింహా, అంజనేయులు, మంజుల, శోభరాణి , కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

- మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం



నవతెలంగాణ -మక్తల్

మక్తల్ లో డయాలసిస్ సెంటర్ లేని కారణంగా నియోజకవర్గం పరిధిలో ఉన్న బాధితులు ఎదుర్కొ ంటున్న ఇబ్బందులను తెలియచేస్తూ వెంటనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఇందుకు స్పందించి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ విషయంను వెంటనే దీనిని మేము స్టేట్ హెల్త్ సెక్రటరీకి పంపంచి మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు సూచి ంచినట్లు తెలిపారు.అనంతరం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి డయాలసిస్ చేసుకుంటున్న మక్తల్ నియోజకవర్గం బాధితులను , వారి కుటుంబ సభ్యులను పలకరించి , తప్పకుండా మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాట అయ్యేంతవరకు అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ మీకు అండగా ఉంటుందని తెలిపారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

క్రిష్ణా : రైలు కింద పడి యువకుడు మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని కున్సీ గ్రామశివారులో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ అక్బర్ తెలిపిన వివరాలు ప్రకారం.. కున్సీ గ్రామానికి చెందిన గోపాల్ (28) సోమవారం గుర్తుతెలియని గూడ్స్ రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం రైల్వే స్టేషన్ మాస్టర్ అందిం చిన సమాచారం మేరకు..మృతి చెందిన గోపాల్ మృత దేహం కుటు ంబ స భ్యులు సమాచారం అందించి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని పోస్ట్ మార్టంను నిమిత్తం మృతదేహన్ని మక్తల్ ప్రభుత్వ అస్పత్రికి తరలించిఅనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ప్రజావాణికి 10 ఫిర్యాదులు : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 10 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెంషాలం, ఆర్డీఓ.రాంచందర్ నాయక్, ఏ.ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత
- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట/మరికల్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధి, నారాయణపేట మండలాలతో పాటు పట్టణానికి చెందిన మొత్తం 366 మంది లబ్ధిదారులకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో పేట శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులుఆడబిడ్డను భారంగా భావించొద్దన్నారు. వారిని ఉన్నత చదువులు చదివించి ప్రయో జకులను చేయాలని సూచించారు. బాల్య వివాహలను ఎవరు కూడా ప్రోత్సయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రాజకీయాలకు అతీ తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట ఆర్డీవో రాంచందర్ నాయక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, పేట ఏఎంసీ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ భట్టడ్, పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎండీ.సలీం, మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు, కౌన్సిలర్లు బండి. రాజేశ్వరి, మహేష్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.గౌస్, బాల్ రెడ్డి, దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మాజీ సర్పంచ్ శరణ్ నాయక్, వెంకటేష్‌గౌడ్, దొడ్డి కథలప్ప (కార్తీక్), పేట, దామర్ గిద్ద మండలాల తహసీల్దార్లు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరికల్, ధన్వాడలో.. 79 చెక్కులందజేత..

మండల కేంద్రంలో సోమవారం సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మరికల్, ధన్వాడ మండల లబ్ధిదారులకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు సంక్షేమ పథ కాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధి దారులకు మరికల్ మండల,37 చెక్కులు ధన్వాడ మండలం 42 చెక్కులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధి దారులకు మొత్తం 79 చెక్కులు ఎమ్మెల్యే అందజేసినట్లు



నారాయణపేటలో..

పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, ధన్వాడ తహసీల్దార్ సింధుజ, సీనియర్ అసిస్టెంట్, గోపాల్ రావు, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ధన్వాడ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ధన్వాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరహరి, మరికల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు హరీష్, రామ కృష్ణారెడ్డి, కాటే కొండ ఆంజనేయులు, శ్రీ కాంత్ రెడ్డి, జె మల్లయ్య, కేడీఆర్, జి గోవర్ధన్, యూత్ ఉపాధ్యక్షులు కే మహేష్, గోరా కాజా, పెంట మీది సత్తన్న, విజయ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మరికల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, రాకొండ మాజీ ఉపసర్పంచ్, రాజు, నరహరి,మాధవార్ రఘుపతి రెడ్డి, బీమ్రాజ్, మరి కల్, ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్య కర్తలు, మహిళలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నారాయణపేటలో..



మరికల్‌లో..

రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు : ఎమ్మెల్యే

నవతెలంగాణ - నారాయణపేట

పత్తి విక్రయించేందుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని నారాయణపేట శాసన సభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి సూచించారు. సోమవారం నారాయణపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సమీపాన కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి విక్రయించేందుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇంతవరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



సర్వేకు సహకరించాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. సర్వేలో బాగంగా సోమవారం మరికల్ మండల కేంద్రంలోని దత్తు నగర్ కాలనీలో చేపట్టిన సమగ్ర కులగణన సర్వే దరఖాస్తు ఫామ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్యుమరేటర్లకు సహ కరించి, ఇంటి యజమానులు చెప్పిన విధంగా వివరాలు అడిగి తప్పులు లే కుండా నమోదు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంబడి కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ధన్వాడ కాంగ్రెస్ నాయ కులు నరహరి, ఓబీసీ సెల్ , అధ్యక్షులు గోల కృష్ణయ్య, ఎల్ రాములు, మరికల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ సురేందర్ రెడ్డి ,దత్త నగర్ కాలనీవాసులు, కృష్ణ చైతన్య, యు వెంకటేష్, ఎల్లప్ప, బసాయ పల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



నవతెలంగాణ - నారాయణపేట

భారత రత్న, స్వతంత్ర సమర యోధులు, భారత దేశ తొలి విద్య శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్య రంగానికి చేసిన సేవలు మరువలేవని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని టీఎంఆర్ఈఐఎస్ మైనారిటీ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రషీద్, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సుదర్శన్‌రావు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మొదటి జాతీయ వీధ్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలాన అబుల్కలాం ఆజాద్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మైనారిటీ సొసైటీ కల్పించిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యా వంతులుగా ఎదగాలని, అదే విధంగా చెస్ పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన అభితత్వర్మా , జిల్లా స్థాయిలో ఖోఖో లో ప్రతిభ కనబర్చిన నవీన్ లను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ రెడ్డి, అధ్యాపక బృందాన్ని అభినందించారు. మైనారిటీ వెల్ఫేర్ బోర్డుని పురస్కరించుకొని కళాశాలలో ఆటల పోటీలను నిర్వహించారు.విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సమావేశంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సంక్షేమం

- పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట

పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సంక్షేమం అని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి అన్నారు. డీఎస్సీ 2024 ద్వారా నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి అవసరం అయినా సర్వీస్‌పుస్తకాలు సోమవారం జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మనం (టీచర్స్) అనుభవిస్తూ ఉన్న అన్ని సౌక ర్యాలు కేవలం పీఆర్‌టీయూ ద్వారా సాధించినవే అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్వీస్ లో చేరిన వారికి అవసరం అయినా సహాయం కోసం ఎల్లప్పుడూ సంఘం ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్దన్, పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయ బృందం పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మీ సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ, నర్సింగ్ రావు, నాగేష్, నూతన ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్స్‌గా.. నారాయణపేట జిల్లా జట్టు



నవ తెలంగాణ - ధన్వాడ

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగిన 3 వతెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ ఫాస్ట్ 5 బాలుర ఛాంపియన్స్ గా నారాయణ పేట్ జిల్లా జట్టు నిలిచింది. 8 నుంచి 10 వరకు జరిగిన 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర విభాగంలో రెండవ స్థానం నిలిచిందని నెట్ బాల్ సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు డా. రామ్మోహన్ గౌడ్ , అంజద్ అలీ తెలిపారు ఈ విజయం పట్ల జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ కొండాపూర్ గిరిజన గురుకుల నెట్బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం , జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింలు, జిల్లా పీ ఈ టీలు , పీడీలు , క్రీడా అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

లిటిల్ స్టార్ హైస్కూల్లో ఆటల పోటీలు



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో గల లిటిల్ స్టార్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారంఆటల పోటీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పా ండెంట్ పీ. ఉమా మనోహర్ గౌడ్, పీఈటీ గణేష్ నాయక్ మాట్లాడుతూ రాబోవు చిల్డ్రన్స్ డే ని పురస్క రించుకొని పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, ఖో ఖో తదితర పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు, రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఏం జరుగుతోంది..?

- నానాటికి పెరుగుతున్న మైనర్లపై శారీరక అఘాయిత్యాలు
- పట్టించుకునే నాథులే కరువు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఒక సంఘటన మరువక ముందే మరో సంఘటన జోగులంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకుంటుంది. మైనర్లపై జరుగుతున్న అఘాయిత్యాలతో జోగులాంబ గద్వాల జిల్లా బెంబేలెత్తుతోంది. జిల్లాలోని గద్వాల మండలం శెట్టి ఆతూకూర్, కేటీ దొడ్డి మండలం ఉమిత్యాల, మల్దకల్ మండలం బిజ్జారం, ప్రస్తుతం గద్వాల పట్టణంలో.. ఇలా చెప్పుకుంటూ పోతే మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గద్వాల పట్టణం గజ్జలమ్మ వీధిలో దౌర్జన్యంగా ఇంటికి వెళ్లి మైనర్ బాలికపై అఘా యిత్యానికి పాల్పడడంతో గతంలో పలుమార్లు హెచ్చరించిన ఆ ప్రేమోన్మాది తీరు మార్చుకోకపోవడంతో మనస్థాపానికి గురై అవమాన భారం తట్టుకోలేక మైనర్ బాలిక తండ్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జిల్లాలో కలకలం రేపుతుంది. ఇలాంటి సంఘటనలు జిల్లాలో సర్వసాధారణమైపోయాయి. ఇంత జరుగుతున్న జరుగుతున్న పట్టించుకునే నాథులు కరువయ్యారు. అఘా యిత్యా లకు పాల్పడుతున్న వ్యక్తులకు ప్రజాప్రతినిధులు,నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో నిందితులు యదేచ్ఛగా తిరుగుతున్న పరిస్థితి. మైనర్ బాలికల మాన ప్రాణాలకు రేట్లు కడుతున్న దుస్థితి జిల్లాలో కనిపిస్తోంది. ప్ర జలు, ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ముక్త కంఠ ంతో సంఘటనలను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటికే మహిళలకు, మైనర్ బాలికలకు భద్రత లేని విషయం తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ మహిళల, మైనర్ బాలికల మాన, ప్రాణాలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని నాలుగు కూడళ్ల వద్ద పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.

ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 9 మంది వివిధ సమస్యలపై నేరుగా ఎస్పీ టీ. శ్రీనివాసరావుకి ఫిర్యాదులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు అందజేసిన ప్రతి ఫిర్యాదుపై స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. అలగే అక్కడే ఉన్న ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారులకు ఆయాపరిదిలో ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు అందాయి. భూ వివాదాలకు సంబంధించి 6, కుటుంబ తగాదాలకు సంబందించి 1, ప్రేమ వివాహం చేసుకున్నందుకు భద్రత కల్పించాలని 1, ఇతర అంశాలకు సంబంధించి 1 ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు.

సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్‌రెడ్డి అరెస్ట్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి గత నెల 24వ తేదీన అవమాన భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయం తెలిసిందే. మైనర్ బాలిక ఆత్మహత్యకు కారణమైన ప్రధాన నిందితుడైన బండ్ల రాజశేఖర్ రెడ్డిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెలలో మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్యకు కారణమైన ప్రధాన నిందితుడైన సీడ్ ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డిని కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు సీఐ తెలిపారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు .. ఘన నివాళి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి ప్రజాప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ విద్య వ్యవస్థలోనే విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చి విద్యను అందరికీ అందుబాటులో తెచ్చిన మహనీయుడు మొదటి విద్యా శాఖ మంత్రి అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలోని మైనార్టీ అమ్మా యిలు కూడా చదువుకోవాలని ఉద్దేశంతో కేసీఆర్ గురుకుల పాఠశాలను ఏర్పా టు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, భవిష్యత్‌లో అత్యంత స్థాయికి ఎదగాలని కోరారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయా లను కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ కాంగ్రెస్ జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ , కౌన్సిలర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

నవతెలంగాణ - మల్దకల్

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సోమవారం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక , విద్య , ఉపాధి రాజకీయ, కులగణన సమగ్ర కుటుంబ సర్వేను ప్రతి ఒకరూ సహకరించాలని ఉపాధ్యాయురాలు శ్వేత, ఎన్యూమరేటర్‌లు కోరారు.



సత్వరమే ప్రజావాణి ఫిర్యాదుల.. పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వారి సమస్యలపై 38 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లతో కలసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుంచి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు మూడు నెలలకు ఒకసారి రెన్యూవల్ పద్ధతి ఉండటం వల్ల వీవోఏలు అభద్రతా భావానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన అన్ని పనులను సక్రమంగా నెరవేర్చినప్పటికీ, ఇంకా రెన్యూవల్ పద్ధతిని కొనసాగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వీవోఏలకు అప్పగించిన బాధ్యతలు మాత్రమే కాక అనేక అదనపు పనులను చేయిస్తున్నా.. ఉద్యోగ భద్రత మాత్రం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి మాట్లాడుతూ వీవోఏలకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్రామ సంఘం నుంచి రావాల్సిన రూ.3 వేలు అమలు కావడం లేదని అన్నారు. ప్రస్తుతం తాము సెర్ప్ నుంచి రూ.5 వేల వేతనం మాత్రమే తీసుకుంటున్నామని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి రూ.3 వేలు తీసుకోవాలని నిర్ణయించారని, కానీ అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ఉద్యోగ భద్రత లేక మరొకవైపు కనీస వేతనాలు లేక తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఇచ్చే వేతనాలు సైతం నెల నెల సక్రమంగా ఇవ్వకుండా వేధిస్తున్నారని వాపోయారు. దీంతో వీవోఏల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టామని, రేపు రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే



ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న వీవోఏలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు తిమ్మప్ప, తిరుమల్, శ్రీనివాస్, వీవోఏలు సురేష్, చంద్రాములు, అపర్ణ, మహేందర్, భీమేష్, విజయలక్ష్మి, హైమావతి, పావని, రుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీజీ కళాశాల అకాడమిక్ బిల్డింగ్‌ను..

ప్రారంభించి తరగతులు నిర్వహించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పీ. జీ కళాశాల అకాడమిక్ బిల్డింగును పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పీజీ సెంటర్లో బీఆర్ఎస్‌వీ సమావేశం నిర్వహించి కాలేజీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమ స్యలు పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ తక్షణమే పీజీ కళా శాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిం చాల న్నారు. రెగ్యులర్ మెస్ ఓపెన్ చేయాలన్నారు. కా లేజీ ఐడీ కార్డులను తక్షణమే ప్రొవైడ్ చేయా ల న్నారు. తరగతి గదులు లేకపోవడం వల్ల విద్యా ర్థు లకు చాలా ఇబ్బందిగా మారిందని , నిర్మాణం చివరి దశలో ఉన్న అకాడమిక్ బిల్డింగ్‌ను త్వరగా పూర్తిచేసి తరగతులను నిర్వహించేటట్లు చర్యలు



తీసుకోవాలన్నారు. తరగతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులకు హాస్టల్లో క్లాసులు చెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొత్త కోర్సులు తీసుకురావడానికి ఇబ్బందికరంగా ఉందని, తక్షణమే కొత్త బిల్డింగ్‌ను ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా కాలేజీ కమిటీని ఏర్పాటు చేసి ప్రెసి డెంట్‌గా ఓంకార్, ప్రధాన కార్యద ర్శిగా హరికృష్ణ, మెస్ ఇన్‌చార్జీగా దివ్య భారతి, జాయింట్ సెక్రటరీగా బాలు,కార్యదర్శులుగా రాజ శేఖర్, వీరేష్, శీను, అదీ ల్, హరీష్, జోయేల్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు మాజ్, రమేష్, బాసీర్, భువన్, ఆఫ్రిది, నరేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..!

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌ల బోర్డులో ప్రస్తుత చైర్మన్ హనుమంతు పేరును నమోదు చేయక పోవడం గమనార్హం. సెప్టెంబర్ 4వ తేదీ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఏర్పాటై దాదాపు రెండు నెలలు పూర్తయిన మార్కెట్ కమిటీ చైర్మన్‌ల బోర్డుపై ప్రస్తుత చైర్మన్ కురువ హనుమంతు పేరును చేర్చకపోవడంతో అధికారులపై రైతులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మార్కెట్ కమిటీ చైర్మన్‌ల పేర్లను పొందుపరిచిన బోర్డును చైర్మన్ చాంబర్‌లో ఏర్పా టు చే యాల్సి ఉం డగా ఒక మూలకు బోర్డును పడేయడం వెనక అధికారుల నిర్లక్ష్యా నికి నిదర్శన మని పలువురు రైతులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు నూతన మార్కెట్ చైర్మన్ హనుమంతు పేరును బోర్డుపై రాయించి చైర్మన్ చాంబర్లో ఉంచాలని రైతులు కోరారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన చైర్మన్ ఉండడంవల్లే అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని .. మున్సిపల్ అదనపు కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - అయిజ రూరల్

ఆయిజ పట్టణంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అదనపు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కొత్త బస్ స్టాండ్, అంబేద్కర్ సర్కిల్ దగ్గరలో ప్రధాన కూడలిలో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత 4 సంవత్సరాల కిందట కారోనా సమయంలో, కొత్త బస్టాండ్‌లో గల హైమాస్ట్ పోల్ నాణ్యత లోపంతో కిందపడటం జరిగిందనీ, అదృష్టవశాత్తు ఎవరికి ఏమి కాలేదన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రధాన కూడలిలో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కొత్త బస్ స్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మున్సిపాలిటీలో అవసరమైన చోట హైమాస్ట్ లైట్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎం.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ - గట్టు

మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఈఓ నల్లారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఉపన్యాస పోటీలు విజయవంతంగా ముగి శాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులు 13న జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలకు హాజరవుతారని అన్నారు. జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల గట్టు విద్యార్థి పరు శురాంకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి ఎం పీహెచ్ ఎస్ బో యిన గూడెం పాఠశాల విద్యార్థి చిన్నారి గెలుపొందారు. మారుమూల గ్రామాలలో ఇలాంటి ఉపన్యాస పోటీలు నిర్వహి ంచడం పట్ల విద్యార్థులకు పోటీ తత్వం పెరుగు తుందని అన్నారు. ఇంకాఇలాంటి ఎన్నెన్నో నిర్వహి



ంచాలన్నారు. ఇలాంటి నిర్వయించడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. విద్యపై అవగాహన కూడా పెరుగుతుందని తెలిపారు. మండలం నుంచి ఇద్దరు ఎంపికైన జిల్లాల్లో జరిగే పోటీల్లో గెలుపొందాలని గట్టు మండ లానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గట్టు మండల సోషల్ ఉపాధ్యా యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా..

పాఠశాల,అంగన్‌వాడీకేంద్రాలు

- ఇబ్బందుల్లో .. విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు
- అధికారులు స్పందించాలని స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని రోజురోజుకు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు మందుబాబులకు అడ్డంగా మారిపోతున్న సంఘటన గట్టు మండల పరిధిలోని చమన్‌ఖాన్ దొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో చోటుచేసుకుంది. ప్రతిరోజు రాత్రి ఎనిమిది దాటితే చాలు మందుబాబులకు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు అడ్డగా మారుతున్నాయి. గ్రామ ంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రం ఉంది. ఈ ఆవరణంలోనే రోజు పాఠశాలకు దాదాపుగా 80 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అలాగే అంగన్వాడీ విద్యార్థులు చదువుతున్నారు. సెలవురోజుల్లో ఆదివారం అని పాఠశాల ఉన్నప్పుడు వేసవికాలంలో సంక్రాంతి సెలవలతో కాకుండా రోజు రాత్రి 7 నుంచి 11 గంటల వరకు గుర్తుతెలియని వ్యక్తులు ఒక అడ్డగా ఏర్పాటు చేసుకొని మద్యం సేవిస్తున్నారు. ఉదయం వచ్చే సరికి బీరు, వాటర్‌బాటిళ్లు , చిప్స్ ప్యాకెట్లు , సిగరెట్లు , అగ్గిపెట్టెలు తదితర వస్తువులు పాఠశాల గ్రౌండ్‌లో దర్శనమిస్తున్నాయి. పాఠ శాలలో ఇలా ప్రతిరోజు బీరు సీసాలు క్వార్టర్ సీసాలు చిప్స్ ప్యాకెట్లు , సిగరెట్ డబ్బాలు , అగ్గి పెట్టె డ బ్బాలు దర్శనమిస్తున్న పరిస్థితి నెలకొంది . ఇలాగనే వదిలిపెడితే పాఠశాలలు కూడా దాబాలుగా మారే ప్రమాదం ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో కాకుండా పగలు హాలిడేస్ వస్తే చాలు పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలను అసాంఘీక కార్యకలాపాలకు అడ్డగా మార్చుకుంటున్న పరిస్థితి



దాపురించింది. చమనక్కన్ దొడ్డి పాఠశాల ఒక్కటే కాకుండా విశాలమైన ఉన్న ప్రదేశాల్లో ఉన్న పాఠశాలలో ఇదే పరిస్థితి. పోలీస్ సిబ్బంది ఒక్కసారి రాత్రి సమయంలో ప్రతిరోజు పెట్రోల్‌కి వచ్చినప్పుడు పాఠశాలల వైపు చూసి వెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారు. గట్టు మండలంలో వివిధ గ్రామాలలో ప్రభుత్వపాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జెడ్పీ హెచ్ ఎస్‌లు మందుబాబులకు అడ్డాలుగా మారు తు న్నాయి. ఈవిషయమై విద్యాశాఖ, రక్షణ శాఖ అధి కారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులు గస్తీ నిర్వహించాలి..



పాఠశాలలో మందుబాబులు చికెన్ ముక్కలు, మద్యం సీసాలు వదిలి వెళ్లడంతో పాఠ శాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసి బయట వేయాల్సిన దుస్థితి నెల కొంటుంది. పోలీసులు గస్తీ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- హలీంపాషా , పీడీఎస్‌యూ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు

బీసీ- బీ జాబితాలోని కురువలు ఎస్సీ సర్టిఫికెట్ పొందేందుకు కుట్ర



నవతెలంగాణ - గట్టు

బీసీ- బీ జాబితాలో ఉన్న కురువలు ఎస్సీ సర్టిఫికెట్ పొందేందుకు కుట్ర చేసే అవకాశం ఉందని ఎమ్మార్పీఎస్ ,ఆర్ఎస్పీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇస్మాయిల్ , బలిగార ముఖ్యరయ్యా , ఆర్ఎస్పీ జిల్లా టీం అధ్యక్షులు బలిగెర సునందు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల బుడగల ప్రకాష్ , మండల అధ్యక్షులు బలిగార మోజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం ప్రాంతంలో మాదాసి కురువ, మాదారి కురువలు ఎవరూ లేరని, అప్పటి మహబూబ్ నగర్ కలెక్టర్ టీ,కే శ్రీదేవి 2016 లో ఈ ప్రాంతంలో విచారణ చేసి ప్రొసీడింగ్స్ రిలీజ్ చేశారని అన్నారు. అయినా బీసీ - బీ జాబితాలో ఉన్న కురు వలలో ఉన్న కొంతమంది నాయకులు ఎస్సీ కుల ధ్రువీకరణ పొంది ఎస్సీల విద్యా, ఉద్యోగ, రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారన్నారు. ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం కోసం కురుమ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను ఎస్సీ ప్రజలకు, బీసీ కురువలకు గొడవలు జరిగేటట్టు చేస్తున్నారని అన్నారు. అక్రమంగా ఎస్సీ కుల సర్టిఫికేట్‌ను పొందితే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కులగణన సర్వేలో బీసీ- బీ జాబితాలోని కురుమలు ఎస్సీలం అని, మాదాసి కురువ, మాదారి కురువలమని తప్పుడు సమాచారం ఇచ్చి అధికారులను తప్పుదారి పట్టించే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికేట్ల జారీలో అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సర్వేలో తప్పులు జరగకుండా చూడాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్దకారుపాముల జిల్లా పరిషత్ పాఠశాల లో 2003-2004 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాని ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు లైన వెంకటేశ్వర చారి , పాపాల రాయుడు , విశ్వేశ్వర్ రెడ్డి, శేఖర్ సార్ , మన్సూర్, పూర్వ విద్యార్థుల బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లె ఈశ్వర్, వినోద్ రెడ్డి, బుడుగు మల్లయ్య, కరీం, సికిందర్, ఎల్ల స్వామి, రంజిత్ కుమార్, జహంగీర్, కృష్ణయ్య, టి రాములు, టి రాములు, అశోక్ రెడ్డి, వాజిద్, మల్లేష్ యాదవ్, సతీష్ బాబు, నాగరాజు, హరికుమార్, గోవిందు, బాలమల్లయ్య, శ్రీనివాసులు, రమేష్, తిరుపతయ్య హుస్సేన్, కృష్ణయ్య, శివ, యాదగిరి, లావణ్య, సునీత, శ్వేత, పర్వీన్ బేగం, నసీన్ బేగం, హసీన, జ్యోతి, శారద పాల్గొన్నారు.

అంజనేయ స్వామీ దేవాలయం టెండర్లు స్థానికంగా నిర్వహించాలి

- మండల సీనియర్ నాయకుడు టీ అరవింద్ గౌడ్.



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ శివారులో ప్రసిద్ధిగాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం టెండర్లను స్థానికంగా నిర్వహించాలని మండల సీనియర్ నాయకులు తిరుమణి అరవింద్ గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శ్రీ ఆంజనేయ దేవాలయం వద్ద నిర్వహించే టెండర్లను ఉమ్మడి జిల్లా అయిన మహబూబ్ నగర్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పై మొండి వైఖరి చూపిస్తూ. దేవాలయం చైర్మన్ పదవి కూడా స్థానికులకు కాకుండా వేరే గ్రామానికి చెందిన వ్యక్తి పేరు ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. టెండర్ల వారిచే కుంభకాయి టెండర్లు స్థానికులకు రాకుండా గుడి ఆవరణలో గ్రామస్తుల సమక్షంలో టెండర్లు నిర్వహిస్తే వారు ప్రశ్నిస్తారని ముందుగానే ఆలో చించి దేవాదాయ శాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనిపిస్తుంది గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా గుడి ఆవరణలో గ్రామస్తుల సమక్షంలో జరిగేవి మరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొందరు నాయకుల అండ చూసుకొని ఆలయ ఈవో ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే స్పందించి టెండర్లు గుడి వద్దనే గ్రామస్తులు, భక్తుల సమక్షంలోనే జరిగేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం జయంతి



నవతెలంగాణ కల్వకుర్తి

మైనారిటీ బాలికల కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పట్టణంలోని మైనారిటీ వెల్ఫేర్ జాతీయ విద్యా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. 10వ వార్డు కౌన్సిలర్ శ్రీ తాహెర్అలీ షహీన్ బేగం, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, లెక్చరర్లు, తల్లిదండ్రులు విద్యార్థులు హాజరయ్యారు.విద్య, క్రీడలు సాహిత్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన మేటి విద్యార్థులను పతకాల ప్రదానం ద్వారా సత్కరించారు.

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ పక్కన మౌలానా అబ్దుల్ కలాం చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని నిర్వహించారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఎండి హబీబ్ కౌన్సిలర్ ఎండి నిజామ్ , కౌన్సిలర్ ఇసాక్ , సీనియర్ నాయకులు ఎండి సలీం వక్ఫ్ బోర్డు మెంబర్ ఎండి అనీస్ ఖాన్ , ఎండి హబీబ్ ఖాన్,ఎండీగౌస్ నాగర్‌కర్నూల్ మండలం ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖాజా బాబా,ఎండి నసీర్ ఎండి ఇమామ్ , అడ్వకెట్ హమీద్ , ఎండి రఫీ ఎండి ఫస్సి,ఎండి ఫరీద్, ముస్లిం మైనార్టీ హక్కుల పోరాట నాయకుడు ఎండి నిజం నాయకులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవ సలహాలను
సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



నవతెలంగాణ కందనూలు

ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకో వాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ డి రాజేష్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కలిసి న్యాయ సేవల వినియోగంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...... న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచితన్యాయ సహాయాన్ని విని యోగించు కోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసు కోవాలని చెప్పారు.నాగర్ కర్నూల్ జిల్లాలో 76,523 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పేద ప్రజలకు అవసరమైన న్యాయం అందించేందుకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను జిల్లా ప్రజలు సద్వినియోగపరచుకొని ఉచిత న్యాయ సేవలు పొందాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ సబిత మాట్లాడుతూ... ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం, సంక్షేమ చట్టాలు గురించి తెలియజేయడం, లోక్అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడం నాల్సా చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. చట్టం, న్యాయం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనన్నారు. ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్అదాలత్‌లు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు.జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన సదస్సులు నిర్వహించామని అనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు, న్యాయ సేవల సిబ్బంది, పాల్గొన్నారు.

ఇసుక కొరతను తీర్చాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు రాముడు



నవతెలంగాణ - కందనూలు

జిల్లాలో పూర్తిగా ఇసుక కొరత ఉన్నదని దీనితో నిర్మాణరంగ పనులు పూర్తిగా ఆగిపోయాయని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు రాముడు అన్నారు సోమవారం అదనపు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీతారామారావు గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరతతో వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఉన్నదని అన్నారు.ఇసుక కొరతపై అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా కన్వీనర్ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బాలయ్య,రాజ గౌడ్, పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ప్రజల సహకరించాలి..

- మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ



నవతెలంగాణ వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్థిక , సామాజిక, రాజకీయ సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధి లోని గుండల, చెదురువెల్లి గ్రామాలలో జరుగుతున్న సమగ్ర సర్వే సరళిని మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ సందర్శించి పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి మాట్లా డుతూ.. ఎలాంటి అపోహలు లేకుండా తమ వివరాలను సర్వే చేసేందుకు ఇంటికి వచ్చిన అధికారికి చెప్పా లన్నారు.సర్వే ఆధారంగా భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతా యన్నారు. ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి,ఎంపీఓ లక్ష్మణ్, గ్రామాల కార్యదర్శి పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలన



కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం రాష్ట్రం అంతా ప్రారంభం అయిందని ,ప్రజల అభివృద్ధి, సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని వారు అన్నారు. అదేవిధంగా సర్వే చేస్తున్న సిబ్బంది సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని, ప్రజలు తమ పూర్తి వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు ఇవ్వాలని, సర్వే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలిపారు.

రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది

- ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



నవ తెలంగాణ - అచ్చంపేట

రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకా సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన వారి ధాన్యపు కొనుగోలు కేంద్రంలోని పండించిన పంటను విగ్రహించాలని సూచించారురేపటినుండి సన్నాలకు రు 500 రూపాయల బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు.ఈసారి 48.91 లక్షల సన్నధాన్యం కొనుగోలు మద్దతు ధరపై రూ.2.445 కోట్లు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, అంతటి మల్లేష్, రామనాథం, వ్యవసాయ సహకార సంఘం అధికారులు తదితరులు ఉన్నారు.

పేదల పాలిట వరం
సీఎం రిలీఫ్ ఫండ్..

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- వెల్దండ



తెలంగాణ రాష్ట్రం లో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటు నందిస్తుంద రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు.వెల్దండ మండలం పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన సరోజ పెరిట మంజూరైన రూ . 16 వేల సీఎం సహాయని నిధి చెక్కు ను సరోజ భర్త సాయిబాబు కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం అందజేశారు.

శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పూరి వరలక్ష్మి పూరి సుధాకర్ కుమారుడు విశాల వినోద్ ఆహ్వానం మేరకు పూరి వరలక్ష్మి సుధాకర్ మనువడు శ్రీనాథ్ పుట్టు పంచె, మనవ రాలు హర్షితపుట్టు చీర కార్యక్రమం మండ లం పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ శుభకార్యానికి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై య్యారు. మాజీ ఎంపీపీ వెంట దేవుని తిరు మల పూర్ మాజీ సర్పంచ్ సత్యం , వెనచర్ల రవికుమార్ , ఉప సర్పంచ్ శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.